

ప్రభుత్వ పథకాలతో స్వయం సంవృద్ధి

పామూరు: ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకుని స్వయం సంవృద్ధి సాధించాలని ఈఓపీఆర్‌డీ కేఎల్.శ్రీనివాస రావు అన్నారు. మండలంలోని బలిజపాలెం, అయ్యన్నకోట పంచాయతీల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. వ్యవసాయంలో రైతులకు ప్రభుత్వాలు అందజేస్తున్న ఆధునిక వ్యవసాయ పనిముట్లపై నమూనా ద్వారా వివరించారు. జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేవీ రమణయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వసతి సముదాయంతో భక్తులకు మెరుగైన సేవలు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- రూ..84 లక్షల విరాళాలతో నిర్మించి వసతి సముదాయం ప్రారంభం

సీఎస్‌పురం(పామూరు): వసతి సముదాయం ఏర్పాటుతో భక్తులకు మెరుగైన వసతి సేవలు సమకూరనున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో దాతల విరాళంగా రూ.84 లక్షలతో నిర్మించిన మొత్తం 12 వసతి గదుల సముదాయాన్ని ఆదివారం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ జి.రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వసతి సముదాయాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ దాతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం భక్తులతో నిండి ఉండే నారాయణస్వామి ఆలయానికి దాతలు ముందుకువచ్చి విరాళంగా వసతి సదుపాయం కోసం గదుల నిర్మాణం చేపట్టడం విశేషమన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు వేద మంత్రాల నడుమ చైర్మన్, ఈఓ, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఈఓ జి.రమణారెడ్డి, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవనగిరి వెంకటయ్య, ముడుమాల నారాయణరెడ్డి, సిద్ధు వెంకటరెడ్డి, కొమ్మినేని వెంకటరావు, జేసీఎస్ మండల కన్వీనర్ భైరెడ్డి తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి బజాజ్‌బుజ్జి, ఎంపీటీసీ గోను సరస్వతి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మిట్టపాలెంలో యాత్రికుల వసతి సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్









వైఎస్సార్ సీపీ కమిటీల నియామకం

కందుకూరు: వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నియామకంలో భాగంగా మొత్తం 22 మందితో పట్టణ కమిటీని నియమించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడిగా షేక్ రఫీని గతంలోనే ప్రకటించగా, కమిటీలోని మిగిలిన సభ్యులను ఆదివారం ప్రకటించారు. వైస్ ప్రెసిడెంట్‌లుగా మేడా మధు, చింతలపూడి మోహన్‌రావు, ప్రధానకార్యదర్శులుగా రావులకొల్లు బ్రహ్మానందం, చనమాల కోటేశ్వరరావు, మురారిశెట్టి మోహన్‌రావులను నియమించారు. ట్రెజరర్‌గా మేకల రమేష్, కార్యదర్శులుగా ఉచ్చులూరి రవీంద్ర, షేక్ ఖాదర్‌బాష, చింతలపూడి సురేష్, పాశం కొండయ్య, కొచ్చెర్ల మాల్యాద్రి ఎంపికయ్యారు. ఇక ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తన్నీరు రమేష్, షేక్ సుభాని, దాశం రామరాజు, పంది సులోచన, షేక్ మస్తాన్‌వలి, కొల్లి శ్రీనివాసులు, దేవరకొండ లక్ష్మీ, తల్లపనేని గోపి, దండే రాజేష్, చనమాల కొండలరావులను నియమించారు.

ఉలవపాడు: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షునిగా నన్నం పోతురాజు, ఉపాధ్యక్షులుగా తెడ్డు శ్రీనివాసరెడ్డి, దేవనబోయిన మధు, జనరల్ సెక్రటరీలుగా కొక్కిలగడ్డ కృష్ణారావు, చింతం జనార్ధనరెడ్డి, సయ్యద్ సుల్తాన్ షరీఫ్, కోశాధికారిగా కారసాల శ్రీను, కార్యదర్శులుగా చిరుతోటి శైలజ, ఎండ్లూరి సుధాకర్, గొల్ల నరశింహారావు, బెల్లం బాలకృష్ణారెడ్డి, తమ్మిశెట్టి రాజు, కార్యవర్గ సభ్యులుగా ఆవుల జయరాం, గోసుల రాఘవరెడ్డి, యద్దనపూడి నాగేశ్వరరావు, బుచ్చి సురేష్, కూనం ధర్మారెడ్డి, వాయల రాములు, తోకల ధనలక్ష్మి, సిన్ని కావేరి, వేములపాటి పద్మావతి, శిగా మునీంద్ర, వెల్లేటి తిరుపతమ్మ, చేవూరి రమణమ్మ, పుల్లా హరిబాబు, గుమ్మడి రమణారెడ్డి , షేక్ జమీల్‌లను ఎంపిక చేశారు.

కందుకూరు రూరల్: కందుకూరు మండల వైఎస్సార్ సీపీ కమిటీని జిల్లా కమిటీ వెల్లడించారు. కందుకూరు మండల అధ్యక్షునిగా గంగవరపు వెంకట్రావు (విక్కిరాలపేట), ఉపాధ్యక్షులుగా గూడపాటి బ్రహ్మయ్య , అనంత చంద్రయ్య , జనరల్ సెక్రటరీలుగా కుంచాల శ్రీను, గొడపేరు ప్రియాంక, గొర్రెముచ్చు శ్రీనివాసులు, ట్రెజరర్‌గా బక్కమంతుల కోటేశ్వరరావు, సెక్రటరీలుగా వాకా శ్రీనివాసులరెడ్డి, పోకూరి కొండలరావు, కోమరగిరి మధు, కత్తినేని రామిరెడ్డి, జంపని శ్రీనివాసరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చుంచు మాధవ, రేణమాల సునీత , జి.నాగిరెడ్డి, గోగినేని రామాంజనేయులు, కటకం మాలకొండయ్య, కె.వెంకటేశ్వరరెడ్డి, చల్లా శ్రీను, గేరా ప్రసాద్, మానికల రమణమ్మ, బెజవాడ రమేష్, తోకల మాధవరావు, కల్లగుంట మాధరావు, యన్నబత్తిన మాల్యాద్రి, గూడపాటి రాజ్యలక్ష్మి, తోకల రామానాయుడును ఎంపికయ్యారు.

గుడ్లూరు: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షునిగా కాపులూరు క్రిష్ణయాదవ్, ఉపాధ్యక్షులుగా చెవుకూరు బ్రహ్మయ్య, వి.రాఘవ, ప్రధాన కార్యదర్శులుగా చిట్టేల రవీంద్ర, బొమ్మిరెడ్డి మాలకొండారెడ్డి, చీమకుర్తి శివప్రసాద్, ట్రెజరర్‌గా చాపల బాలాజీ, కార్యదర్శులుగా దేశబోయిన రామయ్య, షేక్ నిషార్, గొడపేరు నీలవేణి, పాలకీర్తి ప్రశాంతి, గుడ్లూరు పద్మావతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా షేక్ కరీముల్లా, చౌటూరి చిన వెంకటేశ్వర్లు, చిలకల క్రిష్ణారెడ్డి, దగ్గుమాటి ఎల్లయ్య, రాయిని కృష్ణవేణమ్మ, కంచర్ల మాధవరావు, చదలవాడ జయమ్మ, పులి సుబ్బారావు, దేశబోయిన క్రిష్ణమూర్తి, గుండెమడుగుల మెతుషలా, మిరియం నవీన్, చెరుకూరి చిన్నయ్య, కోట హనుమారెడ్డి, పులిపాటి శివరామయ్యలను నియమించారు.















ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కందుకూరు/కనిగిరి రూరల్: ప్రజలకు కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలన్నారు. కొత్త ఏడాది అందరి జీవితాల్లో సంతోషం నింపాలని, విజయాలు కలగాలని ఆకాంక్షించారు.

పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన


ఎక్సైజ్ స్టేషన్ వద్ద గందరగోళం


సెబ్ సీఐ జలీల్‌ను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- మద్యం బాటిళ్లు ఉన్నాయని మాలధారున్ని కొట్టిన సెబ్ సీఐ అబ్దుల్ జలీల్
- సెబ్ సీఐ తీరుపై ఎమ్మెల్యే బుర్రా ఆగ్రహం

కనిగిరి రూరల్: అయ్యప్ప మాలధారునిపై ఎక్సైజ్ సీఐ ఎస్‌కే అబ్దుల్ జలీల్ వ్యవహరించిన తీరు తీవ్ర వివాదానికి దారితీసింది. వివరాల్లోకి వెళితే..పామూరుకు చెందిన జాజం శ్రీకాంత్‌ను విచారణ పేరుతో సెబ్ సీఐ ఎస్‌కే అబ్దుల్ జలీల్ దూషించి కొట్టారంటూ నిరసిస్తూ బాధిత బంధువులు ఆదివారం ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే.. పామూరులోని సీఎస్‌పురం రోడ్డులో జి.శ్రీకాంత్ తండ్రి వెంకటేశ్వర్లు కూల్ డ్రింక్‌షాపు పెట్టుకుని జీవిస్తున్నారు. అయితే ఆదివారం ఇంటికి బంధువులు ఇంటికి రావడంతో.. న్యూ ఇయర్ వేడుకల పార్టీకి 4 క్వార్టర్ మద్యం బాటిళ్లను తాను పనిచేసే వైన్ షాపులో నుంచి శ్రీకాంత్ తెచ్చుకున్నాడు. అయితే అదే సమయంలో సెబ్ సీఐ అబ్దుల్ జలీల్, సిబ్బందితో వచ్చి తనిఖీలు చేసి పార్టీ చేసుకునేందుకు తన తండ్రి బంధువులు తెచ్చుకున్న నాలుగు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విచారణ పేరుతో శ్రీకాంత్‌ను కనిగిరి తీసుకువచ్చారు. ఈ సమంలో జలీల్ శ్రీకాంత్‌ను దుర్భాషలాడి 7 బాటిళ్లు దొరికినట్లు కేసు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించాడు. దీంతో శ్రీకాంత్ తప్పుగా ఎందుకు కేసు నమోదు చేస్తున్నారని గట్టిగా కేకలు వేయడంతో స్టేషన్ బయట ఉన్న అతని బంధువులు లోపలికి వచ్చారు. అనంతరం సెబ్ కార్యాలయం వద్ద బంధువులతో కలిసి ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు అక్కడి వచ్చి శ్రీకాంత్‌ను కనిగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై శ్రీకాంత్ మాట్లాడుతూ గతంలో ఎక్సైజ్ సీఐపై తాను ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశానని, అది మనసులో పెట్టుకొని కక్ష్యపూరితంగా కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. తాను తప్పు చేసి ఉంటే కేసు పెట్టి కోర్టులో హాజరుపరచాలే గానీ ఇష్టం వచ్చినట్లు తిడుతూ దాడి చేశారని వాపోయాడు. ఆ సమయంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ ఏడుకొండలు మద్యం తాగి ఉన్నాడని తెలిపారు.

సెబ్ సీఐపై ఎమ్మెల్యే బుర్రా ఆగ్రహం..

కాగా శ్రీకాంత్ బంధువులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని బాధితుడు శ్రీకాంత్‌తో మాట్లాడారు. శ్రీకాంత్ తనకు తగిలిన గాయాలను ఎమ్మెల్యేకు చూయించారు. స్పందించిన ఎమ్మెల్యే బుర్రా సెబ్ సీఐ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనూ గిరిజన మహిళను కాలితో దాడి చేశారని, మీపై అధికారులు చెప్పడంతో కేసులు పెట్టకుండా వదిలేశామని, కానీ మీ తీరులో మార్పు రాలేదని మండిపడ్డారు. శ్రీకాంత్ తప్పు చేస్తే కోర్టులో హాజరుపరచాలే గానీ ఎలా దాడి చేస్తారని ప్రశ్నించారు. మీ కానిస్టేబుల్ ఏడుకొండలు ఫుల్‌గా మద్యం తాగి ఉన్నాడని అతనిపై కేసు పెట్టాలన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవాలని పోలీసులకు తెలిపారు. దీనిపై సెబ్ సీఐను వివరణ కోరగా..అయ్యప్ప మాలధారణలో ఉన్న శ్రీకాంత్‌ను తాను దూషించలేదని, ఫోన్‌ను పరిశీలించేందుకు మాత్రమే ప్రయత్నించానని తెలిపారు.

నేడు మంత్రి సురేష్ పర్యటన

సింగరాయకొండ: రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ జనవరి ఒకటో తేదీ సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఒంగోలులోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని మంత్రి కార్యాలయ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో మంత్రి పాల్గొంటారని పేర్కొన్నారు.

నారాయణస్వామి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

సీఎస్‌పురం(పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్, ఈఓ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఆలయ కమిటీతో కలిసి ఆవిష్కరించారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఈఓ జి.రమణారెడ్డి, ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోతురాజు స్వామి పొంగళ్లు


పోతురాజు బోణం ఊరేగింపు

కందుకూరు: పట్టణంలోని పోతురాజుస్వామి గుడి వద్ద ఆదివారం నెల పొంగళ్లు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక ముత్తరాశిపాలెం ఆచార దేవర ఇంటి నుంచి ఊరేగింపు నిర్వహించి పోతురాజుస్వామికి పొంగళ్లు చెల్లించారు. మాదాలా మాల్యాద్రి, మంగపాటి క్రిష్ణయ్య, పల్నాటివీరుల ఆచారస్తులు చక్కా వెంకట కేశవరావు, చక్కా చెన్నకేశవరావు, చక్కా సుబ్రహ్మణ్యం, మోసంగి ప్రసాద్, పిన్నంరాజు ప్రభాకర్, తొట్టెంపూడి వేణు, తల్లపనేని నరశింగరావు, బత్తిన కోటేశ్వరరావు, దామా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహారుద్రపీఠాన్ని సందర్శించిన సినీ డైరెక్టర్


ఆలయంలో పూజలు చేస్తున్న నంది నర్సింహ

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో వెలసిన మల్లేశ్వర స్వామి దేవస్థానంలోని మహారుద్రపీఠాన్ని ప్రముఖ సినీ దర్శకుడు నంది నర్సింహ సందర్శించారు. ఈ సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు చేశారు. త్వరలో తాను తీయబోయే 1920లో భీమునిపట్నం సినిమా విజయం సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు పలుకూరి సుబ్బారావుతో కలసి ఆలయాన్ని పరిశీలించారు. ఆలయంలో ప్రతిష్టించిన శివలింగాలను పరిశీలించి అభినందించారు.

అక్రమ మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎస్సై వెంకటేశ్వరరావు

జరుగుమల్లి: మండలంలోని నర్సింగోలు గ్రామంలో ఓ వ్యక్తి అక్రమంగా నిల్వ ఉంచిన 12 క్వార్టర్ బాటిళ్ల మద్యాన్ని ఆదివారం మధ్యాహ్నం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వి.వెంకటేశ్వరరావు తెలిపారు. అలాగే చిరికూరపాడు గ్రామంలో ఓ వ్యక్తి అక్రమంగా నిల్వ ఉంచిన 68 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇద్దరు నిందితులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

టంగుటూరు మండలంలో..



సీజ్ చేసిన మద్యాన్ని చూపుతున్న ఎస్సై ఖాదర్‌బాషా

టంగుటూరు: టంగుటూరు పంచాయతీ పరిధిలోని వెంకటాయపాలెం గ్రామంలో బోనం ప్రశాంత్ అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వార్టర్ బాటిళ్ల మద్యాన్ని సీజ్ చేశామని ఎస్సై ఖాదర్‌బాషా ఆదివారం తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు 2024 HAPPY NEW YEAR

నూతన సంవత్సర శుభాకాంక్షలు

సింగరాయకొండ: సింగరాయకొండ మండల ప్రజలకు ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్‌పర్సన్ బత్తుల సుప్రజరెడ్డి, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలు కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, పాడిపంటలతో జీవించాలని ఆకాంక్షించారు.

చెన్నారెడ్డి సేవలు చిరస్మరణీయం

పీసీపల్లి: దివంగత గోపవరపు చెన్నారెడ్డి సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. చెన్నారెడ్డి 23వ వర్ధంతి ఆదివారం ఘన నివాళి అర్పించారు. పీసీపల్లి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ గోపవరపు ఎరుకలమ్మ, కృష్ణారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

డ్రోన్ సాయంతో పురుగు మందు పిచికారీ



డ్రోన్ పనితీరును పరిశీలిస్తున్న మండల స్థాయి అధికారులు

మర్రిపూడి: డ్రోన్ సహాయంతో పంట చేలకు పురుగు మందు పిచికారీ చేసుకోవచ్చని జిల్లా పరిషత్ సీఈఓ బి.జాలిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కాకర్ల గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం కింద రైతులకు 40 శాతం సబ్సిడీపై డ్రోన్ అందజేయడం జరుగుతుందన్నారు. డ్రోన్ విలువ రూ.10 లక్షలు కాగా రైతు వాటా రూ.4 లక్షలు పోనూ రూ.6 లక్షలకు డ్రోన్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ డ్రోన్‌తో 7 నిముషాలల్లో ఎకరా విస్తీర్ణంలో పురుగు మందు పిచికారీ చేసుకోవచ్చన్నారు. ఐదుగురు రైతులు సంఘంగా ఏర్పడి డ్రోన్ తీసుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.సుదీపా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం

హనుమంతునిపాడు: మండల పరిధిలోని ఉసుళ్లపల్లిలో ఈనెల 26 నుంచి నియోజకవర్గ స్థాయిలో జరిగిన క్రికెట్ టీమ్ విజేలకు దాతలు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. పోటీల్లో 20 జట్లు పాల్గొన్నాయి. ఉసుళ్లపల్లి హోమ్ టీంకు ప్రథమ బహుమతి, రెండో బహుమతి దారిపల్లి అంబేద్కర్ టీం , మూడో బహుమతి కుడుమల కుంట యూత్ ఫోర్ టీంలు గెలుచుకున్నాయి.

ప్రహరీ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

సింగరాయకొండ: స్థానిక బాలయోగినగర్‌లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు దాత గంజిసుబ్బారావు ఇచ్చిన స్థలంలో ప్రహరీ నిర్మాణానికి మునగపాటి వెంకటరత్నం, మారెళ్ల లక్ష్మీనారాయణ, కొత్తూరు రంగనాయకులు, కె.రామ్మోహన్, కె.రామారావు సంయుక్తంగా రూ.50 వేల విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని ఆదివారం పాకల విక్టరీ విద్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ట్రస్టు సభ్యులు అందజేశారు. డాక్టర్ హరిబాబు, కోటపాటి నారాయణ, ఎం.నరసింహారావు, బక్కముంతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

పామూరు: జెట్‌కాయిల్ దుప్పట్లకు అంటుకుని బుట్ట ఇల్లు దగ్ధమై నగదు, వస్తువులు కాలిపోయాయి. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి పామూరు అంకాళమ్మ ఆలయ సమీపంలోని కాళహస్తిబాటలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. కాళహస్తి బాటలో కొంతకాలంగా బుట్ట ఇల్లు వేసుకుని దాసరి వెంకటయ్య, ఇందిరమ్మలు నివాసముంటున్నారు. శనివారం అర్ధరాత్రి సమయంలో వేడి తగలడంతో వారు లేచి చూడగా దోమలకోసం అంటించుకున్న జెట్‌కాయిల్ దుప్పట్లకు అంటుకొని ఆ మంటలు గుడిసెకు అంటుకుని క్షణాల్లో బుట్ట ఇల్లు దగ్ధమైంది. అదృష్టవశాత్తు ప్రమాదంలో ఎవ్వరికి గాయాలు కాలేదు. ప్రమాదంలో దాచుకున్న రూ.80 వేలు, నిత్యావసర వస్తువులు కాలిపోయినట్లు వాపోయారు. వీరికి మానవత స్వచ్ఛందసంస్థ అధ్యక్ష, కార్యదర్శులు కల్లూరి రామిరెడ్డి పోలక తిరుపతిరెడ్డి, వెండిదండి వెంకటేశ్వరరెడ్డి సంస్థ తరువున నిత్యావసరాలు అందచేశారు.

ముస్లింలకు పదవుల్లో న్యాయం

ఉలవపాడు: వైఎస్సార్ సీపీ పదవుల్లో ముస్లింలకు సముచిత న్యాయం జరిగిందని మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్ భాషా తెలిపారు. కందుకూరు నియోజకవర్గం నుంచి ఐదుగురు ముస్లింలకు జిల్లా కమిటీలో స్థానం లభించిందని పేర్కొన్నారు. పదవులు అందచేసిన ఎమ్మెల్యే మానుగుంట మహీధర రెడ్డికి ముస్లింలు కృతజ్ఞతలు తెలియచేశారు. ముస్లింలు అధిక శాతం వైఎస్సార్‌సీపీకి అండగా ఉన్నారన్నారు.

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు పంచాయతీలో అభ్యుదయ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ ట్రస్టు కార్యాలయంలో ఆదివారం పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు మండలపు సింగయ్య, షేక్ రెహమాన్‌ను సన్మానించారు. ట్రస్టు కార్యదర్శి జెట్టి చంద్రశేఖరరెడ్డి, అధ్యక్షుడు ఎస్.ఈశ్వరయ్య, ఎల్‌వీ రాజు, రామిరెడ్డి, వి.కమలాదేవి, బండి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న పెన్షనర్లు